క్లుప్తంగా

సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్ కూడలిలో సెంట్రల్ లైటింగ్‌ను ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు గురువారం రాత్రి ప్రారంభించారు. సుభాష్‌నగర్ కూడలి నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వరకు గతంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ స్తంభాలు నిరుపయోగంగా ఉండటంతో ఎమ్మెల్యే చొరవతో మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రాజు, చిట్టిబాబు, నాలవెల్లి నర్సింహారావు, వరద రాంచంద్రయ్య ఊరకొండ, ధనుంజయ్, ఆళ్ల నాగేశ్వరరావు, పింగళి నరేష్, కొల్లిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎంలో చేరిక

సుజాతనగర్: సింగభూపాలెం గ్రామానికి చెందిన పలువురు సీపీఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య సమక్షంలో గురువారం సీపీఎంలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పగడాల లక్ష్మణ్, సర్వయ్య, కృష్ణార్జునరావు, నర్సింహారావు, చిన్నరామయ్య, మాణిక్యం, లక్ష్మి, కాంతయ్య తదితరులు ఉన్నారు.

అందరూ మానసిక ఆరోగ్యంగా ఉండాలి

కొత్తగూడెంరూరల్: ప్రపంచ మానసిక ఆరోగ్య దినం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. జిల్లాలోని వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ మాట్లాడుతూ... మానసిక ఆరోగ్యం అంటే మనసుకు సంబంధించిన ఆరోగ్యం అన్నారు. మానసిక ఆరోగ్యం బాగుంటే మనం జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొంటామన్నారు. మానసిక వ్యాధిగ్రస్తులను గుర్తించే క్రమంలో ఆరోగ్య శాఖ ప్రత్యేక సర్వే నిర్వహిస్తోందన్నారు. జిల్లా కేంద్ర ఆస్పత్రులలో మానసిక హెల్త్ క్లినిక్ రిఫరల్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి.మధువరన్, డాక్టర్ బాలాజీ నాయక్, డాక్టర్ స్పందన, డాక్టర్ కళ్యాణ్, ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం బంగారుచెలక పంచాయతీ చింత పెంటగూడెం గ్రామానికి చెందిన చాటి శాంత గురువారం 108 వాహనంలో ప్రసవం జరిగింది. వివరాలు.. చాటి చంటి భార్య శాంతకు పురిటి నొప్పులు రావడంతో 108 సిబ్బందికి ఫోన్ చేశారు. పైలెట్ కేవీ రామరావు అక్కడికి చేరుకొని శాంతను ఆస్పత్రికి తరలిస్తుండగా మధ్యలోనే ప్రసవించింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు.

పురుగుమందుల దుకాణాలు తనిఖీ



తనిఖీ చేస్తున్న ఏఓ నర్మద

సుజాతనగర్: ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, పురుగుమందులు అమ్మాలని ఏఓ జి.నర్మద అన్నారు. మండల కేంద్రంలోని పురుగుమందులు, ఎరువుల దుకాణాలను గురువారం ఆమె తనిఖీ చేశారు. దుకాణాల్లోని రిజిష్టర్లను పరిశీలించారు. మాట్లాడుతూ.. ప్రతీ దుకాణంలో బోర్డు ఏర్పాటు చేసి ధరలు, స్టాక్ వివరాలను ఉంచాలన్నారు.

టిప్పర్ డ్రైవర్లు, క్లీనర్ల వేతనాలు పెంచాలి



సమ్మె నోటీసు కాపీని అందజేస్తున్న నాయకులు

టేకులపల్లి: టిప్పర్ డ్రైవర్, క్లీనర్ల వేతనాలు పెంచాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, ఇఫ్టూ జిల్లా నేత జరుపుల సుందర్ యాజమాన్యాలను డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం టేకులపల్లి సీఐ తాటి పాముల సురేష్‌కు సమ్మె నోటీసును అందజేశారు. మాట్లాడుతూ.. ఎనిమిది నెలల క్రితం జీతాలు పెంచాలని ఓనర్లకు చెప్పినా పట్టించుకోకపోవడం లేదని, గత నెల 27న సమ్మె నోటీసు ఇచ్చినా నేటికీ స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చర్చలకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. గుగులోతు మదార్, జాటోత్ రవీందర్, బానోత్ అశోక్, తేజావత్ రాహుల్, అజ్మీర శంకర్, గుగులోతు రంజిత్, కే.సురేష్, రాజశేఖర్‌రెడ్డి, రాజేష్, పవన్, రమేష్, శ్యామ్, సాయి, లిటిల్ తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన సద్దుల సంబరం

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు గురువారం సద్దుల బతుకమ్మతో ముగిశాయి. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చిన మహిళలు గౌరమ్మను ప్రతిష్ఠించారు. సాయంత్రం దేవాలయాలు, కూడళ్లల్లోకి బతుకమ్మలను తీసుకొచ్చి వాటి చుట్టూ తిరుగుతూ చిక్కుడు వాకిట్లో ఉయ్యాలో.. సిరి సద్దులు కట్టి ఉయ్యాలో.., ఒక్కేసి వెలగ పండే గౌరమ్మా.. దూరాన దోర పండే గౌరమ్మా.. అంటూ ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు. – సాక్షి నెట్‌వర్క్



పాల్వంచ: ఆత్మలింగేశ్వరాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెంలో...



ఇల్లెందు: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పాల్వంచ: బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



టేకులపల్లి: ముత్యాలమ్మ బజారులో బతుకమ్మతో యువతుల సందడి



జూలూరుపాడు: కరివారిగూడెం కాలనీలో..



టేకులపల్లి: సెంటర్‌కు బతుకమ్మను తెస్తున్న దృశ్యం



కొత్తగూడెంఅర్బన్: 36వ వార్డులో...



ఇల్లెందు: కొత్తకాలనీలో సారయ్య పేర్చిన బతుకమ్మ



ఇల్లెందు: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



సుజాతనగర్: బతుకమ్మను ఊరేగింపు చేస్తున్న యువకులు



జూలూరుపాడు: వెంగన్నపాలెం టీచర్స్‌కాలనీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, చిన్నారులు



పాపకొల్లు శివాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



వెంగన్నపాలెంలో బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు తీసుకెళ్తున్న దృశ్యం







చుంచుపల్లి: బతుకమ్మతో 91 ఏళ్ల తులిశమ్మ, కొత్తగూడెంటౌన్: బతుకమ్మలతో ఆడపడుచులు





ఇల్లెందురూరల్/ టేకులపల్లి: బతుకమ్మలతో యువతులు



ఇల్లెందురూరల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కొమ్ముగూడెంలో..



టేకులపల్లి: బస్టాండ్ సెంటర్‌లో ..





కొత్తగూడెంటౌన్: బతుకమ్మ ఆడేందుకు బయలుదేరిన యువతులు



పాల్వంచరూరల్: నాగారంగ్రామంలో



యానంబైల్ గ్రామంలో ఆలయం వద్ద...



సింగరేణి(కొత్తగూడెం): కార్మికవాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కొత్తగూడెంటౌన్: గోధుమ వాగు వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రుద్రంపూర్ ఘాట్ వద్ద...



కొత్తగూడెంటౌన్: ముర్రేడు వాగు వద్ద నిమజ్జనానికి బతుకమ్మలతో వచ్చిన మహిళలు

లైజన్ ఆఫీసర్‌ను కేటాయించండి..



వెంకట్, వీరభద్రయ్యలను సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో సుమారు 50 శాతం బీసీలున్న బీసీ ఓబీసీ అసోసియేషన్‌కు ఏరియాకు ఒక లైజన్ ఆఫీసర్‌ను కేటాయించాలని నాయకులు యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక కొత్తగూడెంలో అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. నాయకులు మాట్లాడుతూ.. అసోసియేషన్‌కు చీఫ్ లైజనింగ్ ఆఫీసర్‌ను నియమించినందుకు సీఎండీకి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ పెద్దలు వంగా వెంకట్, కూసన వీరభద్రయ్యలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వర్లు, ఎం.మల్లెష్, పీతాంబరం, శ్రీనివాస్, ప్రకాశ్, వెంకటేశ్వర్లు, సురేష్, వెంకట రమణ, వీరయ్య పాల్గొన్నారు.

వైన్స్ షాపుల్లో ఎమ్మార్పీకే అమ్మాలి



మాట్లాడుతున్న మంగీలాల్‌నాయక్

కొత్తగూడెంఅర్బన్: రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండలాల్లోని లైసెన్స్ వైన్స్ షాపుల ద్వారా గిరిజన గ్రామాలలో, తండాలలో, గూడేలలో బెల్ట్‌షాపులకు ఆటోలలో మద్యం తరలించి, ఎమ్మార్పీ రేటు కంటే 20 శాతం అదనంగా విక్రయిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర బంజారా గిరిజన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు మంగీలాల్‌నాయక్ ఆరోపించారు. బుధవారం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధిక ధరలకు విక్రయిస్తున్న వారి లైసెన్స్ రద్దు చేయాలన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్‌కు, మంత్రికి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మద్యం అక్రమంగా రవాణా జరుగుతున్నా జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, జిల్లాలోని వివిధ మండలాల్లోని ఎక్సైజ్ సీఐలు, వైన్స్‌షాపు సిండికేట్ అయ్యారని ఆరోపించారు. అదేవిధంగా జిల్లాలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన డీడీ కట్టిన తరువాత కూడా అదనంగా లారీకి రూ.5 వేలు పలు ప్రాంతాలలో వసూలు చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వాంకుడోత్ హతీరాం నాయక్, భూక్యా బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా కిషన్‌నాయక్



సుజాతనగర్: ఈ నెల 7,8 తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన సంఘం పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. ఆ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సర్వారం గ్రామానికి చెందిన కిషన్ నాయక్‌ను ఎన్నుకున్నారు.

శక్తిస్వరూపిణి కోటమైసమ్మ తల్లి..



ఇల్లెందురూరల్: శక్తిస్వరూపిణిగా ప్రజలచే పూజలందుకుంటున్న నిజాంపేట కోటమైసమ్మ తల్లి జాతర శుక్రవారం నుంచి ప్రారంభమవుతుంది. ఏటా విజయదశమి సందర్భంగా రెండు రోజులపాటు అమ్మవారి జాతరను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. రేపల్లెవాడ గ్రామపంచాయతీ నిజాంపేట గ్రామ సమీపంలో సుమారు ఐదు దశాబ్దాల క్రితం వెలిసిన తల్లి ఆలయంలో ఏడాది పొడవునా పూజా కార్యక్రమాలు జరుగుతుంటాయి. శుక్రవారం గ్రామస్తులు బోనాలతో ప్రదర్శనగా వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించుకుంటారు. జాతర సందర్భంగా భక్తులకు అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సింగరేణి కార్మికులకు అండగా ప్రభుత్వం



సింగరేణి(కొత్తగూడెం): బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలో మాట్లాడుతున్న జీఎం శాలేంరాజు



ఇల్లెందు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కనకయ్య

ఇల్లెందు: బొగ్గు బావులకు పుట్టినిల్లు అయిన ఇల్లెందులో బావులు మూతపడి కార్మికుల సంఖ్య తగ్గిపోయిన తరుణంలో ఇక్కడి ఓసీ విస్తరణతో పాటు విశ్రాంతి కార్మికులకు అద్దె ప్రాతిపదికన క్వార్టర్ల కిరాయికి కేటాయింపు, కేటీసీ ఫిట్–3 ఏర్పాటు లాంటి అంశాలను సీఎండీ బలరాం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. లాభాల వాటాను కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు అందించిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గురువారం జేకే ఓసీలో 'ఉజ్వల సింగరేణి – ఉద్యోగుల పాత్ర'అనే అంశం మీద జరిగిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగుల సమావేశంలో ఏరియా జీఎం, ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కార్మిక నేతలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం ఉద్యోగులు, అధికారులతో సహభంక్తి భోజనాలు చేశారు. జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, వాడుకలో ఉన్న మిషనరీల పనితీరు, ఉత్పత్తి వ్యయం, కంపెనీ భవిష్యత్, ప్రణాళికలు, కార్మికులకు సంస్థ అందించే సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం బి. వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షులు శివప్రసాద్, ఏజీఎం(ఐ.డి) గిరిధర్ రావు, ప్రాజెక్టు ఆఫీసర్ కృష్ణమోహన్, మేనేజర్ సౌరభ్ సుమన్, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్ రావు, డీజీఎం(సివిల్) రవికుమార్, అధికారులు సుధాకర్, ధనుంజయరెడ్డి, దిలీప్‌కుమార్, క్రిష్టఫర్, నాగరాజు, మధుబాబు, మహేష్, అంజిరెడ్డి, శివకుమార్, యూనియన్ నేతలు సారయ్య, నజీర్ అహ్మద్, జే వెంకటేశ్వర్లు, పడిదల నవీన్, కళ్లం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్‌లోని ప్రగతివనంలో గురువారం ఫ్యామిలీ డే, బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేంరాజు, విశిష్ట అతిథిగా సేవా అధ్యక్షురాలు మధురవాణి శాలేంరాజు హాజరయ్యారు. జీఎం మాట్లాడుతూ... సింగరేణి కార్మిక కుటుంబాల్లో సంతోషాన్ని నింపేందుకు సీఎండీ ఎస్.బలరామ్ ఆదేశాల మేరకు ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎండీ రజాక్, గట్టయ్య, నరసింహారావు, జీఎం కోటిరెడ్డి, ఏజీఎం రామకృష్ణ, సుమలత పాల్గొన్నారు.